# సాక్షి చిత్తూరు

బుధవారం ၊ 9 ၊ జూలై ၊ 2025


## మహానివాళి

చిత్తూరు జిల్లాలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే వాడవాడలా సేవా కార్యక్రమాలు మిన్నంటించారు. కేక్‌లు కట్ చేసి పేదలకు పంచిపెట్టారు. రక్తదాన శిబిరాలు చేపట్టారు. పేదలకు అన్నదానం చేశారు. రోగులకు పండ్లు పంపిణీ చేసి తమ సేవా నిరతిని చాటుకున్నారు. – పులిచర్ల (కల్లూరు)



పుంగనూరు: కల్లూరులో నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి

-8లో

# నేడు వైఎస్ జగన్ పర్యటన ఇలా..


చిత్తూరు అర్బన్: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. జిల్లాలో మామిడి పంటకు కనీస మద్దతు ధర రాకపోవడం, ఫ్యాక్టరీల వద్ద రాత్రింబవళ్లు బారులు తీరి ఉండడం, కొన్ని చోట్ల పంటను అలాగే చెట్లల్లోనే వదిలేయడం లాంటి ఘటనల నేపథ్యంలో ఆయన రైతులకు మద్దతుగా నిలిచేందుకు విచ్చేయనున్నారు. ఈ మేరకు ఆయన బంగారుపాళ్యం మార్కెట్ యార్డులో రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. వారి సమస్యలు తెలుసుకోనున్నారు.



- ఉదయం 10 గంటలకు బెంగళూరు నుంచి హెలిక్యాప్టర్‌లో బంగారుపాళ్యంకు బయలుదేరుతారు.
- 10.50 గంటలకు బంగారుపాళ్యం మండలంలోని కొత్తపల్లె గ్రామం జాతీయ రహదారి పక్కన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు.
- 11 గంటలకు హెలిప్యాడ్ నుంచి బయలుదేరి.. 11.20కి రోడ్డు మార్గం గుండా బంగారుపాళ్యం మామిడి కాయల మార్కెట్ యార్డుకు చేరుకుంటారు.
- 11.20 నుంచి 12.20 గంటల వరకు మామిడి రైతుల కష్టాలపై బంగారుపాళ్యం మామిడి యార్డులో రైతులతో నేరుగా మాట్లాడనున్నారు.
- 12.20 గంటలకు మార్కెట్ యార్డు నుంచి బయలుదేరి.. 12.35 గంటలకు హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు.
- 12.45 గంటలకు బంగారుపాళ్యం కొత్తపల్లెలోని హెలిప్యాడ్ నుంచి బెంగళూరుకు బయలుదేరి వెళ్లనున్నారు.







## క్లుప్తంగా

### ఎస్సీ ఉద్యోగుల సంఘం కార్య నిర్వహణ కార్యదర్శిగా దేవానంద్



**చిత్తూరు కలెక్టరేట్ :** ఏపీ ఎస్సీ ఉద్యోగుల సంఘం కార్యనిర్వహణ కార్యదర్శిగా రేగంటి దేవానంద్ ఎంపిక య్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మయ్య మంగళ వారం నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. దేవానంద్ మాట్లాడుతూ ఎస్సీ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాటం సాగిస్తామన్నారు. ఎస్సీ ఉద్యోగులకు ఏమైనా సమస్యలు వస్తే 9494066006 నంబర్‌లో సం ప్రదించాలని కోరారు.

### ఆస్పత్రి తనిఖీ

**చిత్తూరు రూరల్ (కాణిపాకం):** చిత్తూరు నగ రంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని మంగళ వారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని వార్డులను క్షుణంగా పరిశీ లించారు. రోగులతో మాట్లాడారు.

### పీపీటీ పరిశీలన

**చిత్తూరు కలెక్టరేట్ :** ఏపీ నందరపు బయోఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ వినూత్నంగా తయారు చేసిన ప్లాంట్ ప్రాజెక్ట్ పీపీటీని కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ పరిశీలించారు. ఈ మేరకు మం గళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం లో ఆ సంస్థ ప్రతినిధులు ప్రదర్శించిన పీపీటీని తిలకించారు. జిల్లాలోని గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో బయోఎనర్జీ ప్లాంట్‌ల సముదాయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలి పారు. 10 టన్నుల రోజువారీ ఉత్పత్తి సామర్థ్యం ఉన్న బయో సీఎన్‌జీ ప్లాంట్ ఏర్పా టుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. ఈ ప్లాంట్ వల్ల 200 మందికి ప్రత్యక్ష, వెయ్యి మందికి పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయ న్నారు. జిల్లాలో 5 ప్లాంట్‌పా రూ.250 కోట్ల పెట్టుబడి పెడుతున్నట్లు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. సంస్థ సీఈవో మౌర్య, చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ కృష్ణారెడ్డి, సహ వ్యవస్థాపకు రాలు నిర్మల, పారిశ్రామికవేత్త ఢిల్లీబాబు తది తరులు పాల్గొన్నారు.

చెన్నైలో రక్తదానం చేస్తున్న ఐటీ వింగ్ ఉద్యోగులతో మాజీ మంత్రి ఆర్కే.రోజా



శ్రీరంగరాజపురం: విద్యాసామగ్రి అందజేస్తున్న మాజీ డెప్యూటీ సీఎం నారాయణస్వామి



# మహానివాళి

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా వైఎస్సార్ జయంతి
- వాడవాడలా మిన్నంటిన సేవా కార్యక్రమాలు

**నగరి :** మదిమదిలో మహానేత రూపం పదిలం అని మాజీ మంత్రి ఆర్కేరోజా అన్నారు. మహానేత 76వ జయంతిని పురస్కరించుకొని చెన్నై ఐటీ వింగ్ చెన్నైలోని టెక్ టవర్స్‌లో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఐటీ వింగ్ వారు పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. రక్త దాతలకు సర్టిఫికెట్లను ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ పాలనతోనే పేదవారికి విముక్తి కలిగిం దని, ప్రతి పేదవాడి గుండెలోనూ ఇప్పటికీ ఆయన దేవుడిలా కొలువై ఉన్నారని కొనియాడారు. ఆల యన పాలనలో లక్షలాది మంది ఇంజినీర్లుగా చదు వుకున్నారని, దాదాపు మూడు లక్షల ఐటీ ఉద్యో గాలు వారికి లభించాయని తెలిపారు. ఆయనకు మరణం లేదని, ఉన్నత చదువులు చదువుకున్న ప్రతి పేదవాని చిరునవ్వులో ఆయన సజీవంగా కనిపిస్తార న్నారు. వైఎస్సార్ ఆశయాలకు వారసుడైన జగనన్న మంచి చేస్తూ రాష్ట్ర ప్రజలకు చేరువయ్యారన్నారు. ఈవీయం మాయాజాలంతో అధికారంలోకి వచ్చే ప్రభుత్వాలు జనం గుండెల నుంచి జగనన్నను వేరు చేయలేక పోయాయన్నారు. మోసగాడైన చం ద్రబాబు, వేషగాడైన పవన్ పాలనలో జనం నర కాన్ని అనుభవిస్తున్నారని, త్వరలో వీరి పాలన అం తమై జగనన్న ఆధ్వర్యంలో మళ్లీ రాజన్న రాజ్యం రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షులు హుస్సేన్, ఏపీ ఐటీ వింగ్ అధ్యక్షుడు సునీల్, సేవాదళ్ నాయకులు శరత్, సూర్య, క్రితి, రెడ్డిశేఖర్, భాస్కర్ పాల్గొన్నారు.

# ఆంక్షలతో జగన్ పర్యటనను ఆపలేరు



బంగారుపాళెంలో హెలీప్యాడ్‌ను పరిశీలిస్తున్న భూమన కరుణాకరరెడ్డి, నాయకులు

**బంగారుపాళెం:** మామిడి రైతులకు అండగా నిలి చేందుకు బుధవారం చిత్తూరు జిల్లా బంగారుపా ళెంకు వస్తున్న మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిని అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం ఆంక్షలు విధిస్తోందని టీటీడీ మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ చిత్తూరు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు భూమన కరు ణాకరరెడ్డి ధ్వజమెత్తారు. జగన్ రాకకోసం కొత్తపల్లె హైవే సమీపంలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్‌ను, బంగారుపాళెంలోని మామిడి మార్కెట్ యార్డ్‌ను మంగళవారం పార్టీ నేతలతో కలసి ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం చంద్రబాబునాయుడు సొంత జిల్లాలో మామిడి రైతులు పడుతున్న కష్టాలను ప్రభుత్వా నికి తెలియజేయడానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్నారన్నారు. అత్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తి రైతుల కష్టాలను తెలుసుకునేందుకు వస్తున్న ప్పుడు ఆయనకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. వైఎస్సార్‌సీపీకి సంబం ధించిన నాయకులు రాకూడదు.. ఇంత మందే రావాలి.. అంటే ఎట్లని ప్రశ్నించారు. అనుమతి ఇచ్చి.. కట్టడి చేసినట్టుగా ఉందని చెప్పారు. నాయ కులెవర్నీ బయటకు రాకుండా చేసి జగన్‌మోహ న్‌రెడ్డిని ఒక్కరినే మామిడి మార్కెట్ యార్డులోకి అనుమతించి టీడీపీ నాయకుల చేత అడ్డుకునే కుట్ర జరుగుతోందన్నారు. రూపాయికి కూడా కొన లేమని చెప్పిన ఫ్యాక్టరీ యజమానులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వస్తున్నారని తెలుసుకుని రూ.6 కొను గోలు చేస్తామంటూ టోకన్లు జారీ చేస్తున్నాయని చెప్పారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ చిత్తూరు నియో జకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సునీల్‌కుమార్, లలితకుమారి, జెడ్పీ మాజీ చైర్మన్ కుమార్‌రాజా పాల్గొన్నారు.

# అన్నదాతలపై కక్ష

- వైఎస్.జగన్ పర్యటనపై పోలీసుల ఆంక్షలు
- వైఎస్సార్‌సీపీ నేతల ఇళ్లకు వెళ్లి మరీ నోటీసులు
- ప్రధాన కూడళ్లల్లో చెక్‌పోస్టు ద్వారా అడ్డుకట్ట?
- రౌడీషీట్ ఉన్నవాళ్లు ఏదైనా చేస్తే..



పోలీసులు జారీ చేసిన నోటీసులు

**చిత్తూరు అర్బన్:** మామిడి రైతులను పరామర్శిం చడానికి జిల్లాకు వస్తున్న ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలో పోలీసులు ఆంక్షల చట్రాన్ని సృష్టిస్తు న్నారు. వైఎస్.జగన్ పర్యటనకు హెలిప్యాడ్ వద్ద 30 మంది, బంగారుపాళ్యం మార్కెట్ యార్డు వద్ద 500 మంది రైతులతో మాత్రమే ముఖాముఖి నిర్వహించడానికి అనుమతిస్తు న్నట్లు ఇప్పటికే ఎస్పీ మణికంఠ ప్రకటించారు. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి మంగళ వారం రాత్రి వరకు జిల్లాలోని పలువురు వైఎ స్సార్‌సీపీ నేతలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 400 మంది ప్రధాన నాయకులు, కార్యకర్తలకు పోలీసులు నోటీసులు అందజేశారు. బంగారుపాళ్యం సీఐ పేరిట ఉన్న నోటీసులో.. ×బంగారుపాళ్యం మార్కెట్ యార్డు చాలా ఇరుకైన ప్రదేశం. ఇక్కడ రైతులతో ముఖాముఖి నిర్వహించడానికి మాత్రమే అనుమతి ఉంది. నోటీసులు తీసుకున్న వక్తి ఎక్కడా కూడా ఈ కార్యక్రమానికి జనాన్ని సమీకరించడం చేయకూడదు. ఒకవేళ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా మీపై చర్యలు తీసుకుంటాం.. అంటూ వైఎస్.జగన్ గత మూడు పర్యటనల్లో జరిగిన ఘటనలను నోటీ సుల్లో పేర్కొన్నారు.

**ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు?**

మరోవైపు గంగాధరనెల్లూరు, గుడిపాల, చిత్తూరు రూరల్, పూతలపట్టు, తవణంపల్లె, ఐరాల, బంగారుపాళ్యం, యాదమరి మండ లాల వద్ద పోలీసులు తాత్కాలిక చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. వైఎస్.జగన్ పర్యటనకు జనం సమూహాలుగా వెళితే అక్కడిక క్కడే కట్టడి చేయాలని పోలీసులు భావిస్తు న్నారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం జగన్ వచ్చి వెళ్లేంత వరకు ఈ చెక్‌పోస్టులు కొనసాగే అవకాశం ఉంది.

**రౌడీషీట్ తెరుస్తాం..**

మామిడి రైతులతో ముఖాముఖి నిర్వహించడానికి ప్రతిపక్ష నేత పర్యటన కోసం మాత్రమే అనుమతి తీసుకున్నారు. బహిరంగ సభ పెడతామంటే మరోచోట అనుమతి ఇచ్చేవాళ్లేం. ఈ పర్య టనలో ఇప్పటికే రౌడీషీట్లు ఉన్న వాళ్లు పాల్గొని, ఏవైనా ఇబ్బందులు సృష్టించే అవకాశం ఉందని సమాచారం ఉంది. అలాంటి వాళ్లు ఎక్కడైనా కనిపిస్తే మళ్లీ రౌడీషీట్ ఓపెన్ చేస్తాం. చట్టరీత్యా చర్యలు కూడా తీసుకుంటాం. – మణికంఠ, ఎస్పీ, చిత్తూరు

# పకడ్బందీగా పీఎం ఉద్యోగ కల్పన



మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

**చిత్తూరు కలెక్టరేట్ :** జిల్లాలో ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ ఆదేశించారు. మం గళవారం కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం నిర్వ హించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్ర మల స్థాపనకు సింగిల్ విండో విధానం అమలు చేయాలన్నారు. పరిశ్రమలు నెలకొల్పితేనే యువతకు ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ మేరకు అనుమతులు ఆలస్యం చేయకుండా వేగ వంతం చేయాలని కోరారు. యువత ఉపాధి కల్పన కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. జిల్లాలో 2025–26 ఆర్థిక సం వత్సరానికి గాను రూ.8.39 కోట్లతో 547 సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలతో ఉత్పత్తులు ప్రారంభిం చారని వివరించారు. వీటిలో 1,604 మందికి ఉద్యో గావకాశాలు కల్పించినట్లు తెలిపారు. రూ.3,494 కోట్లతో 13 భారీ, మధ్య తరహా, రూ.117 కోట్లతో 38 సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు సిం గిల్ విండో పద్ధతిలో అనుమతులు మంజూరు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇవి ప్రారంభమైతే దాదాపు 20 వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు సింగిల్ డెస్క్ విధానంలో 532 దరఖాస్తు లను ఆమోదించామని తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం అమలు చేస్తున్నందున దరఖాస్తులు స్వీకరించి పకడ్బందీగా పరిశీలించా లన్నారు. పీఎం విశ్వకర్మ యోజన లో 2,131 యూనిట్‌లకు అనుమతులు ఇచ్చారని తెలిపారు. ఇందులో 1,843 మందికి లబ్ధి చేకూర్చి శిక్షణ ఇచ్చి నట్లు వివరించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం సూరిబాబు, కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, ఏపీఐఐసీ జెడ్‌ఎం సుబ్బారావు, ఫుడ్ ప్రాసెస్ పరిశ్రమల అసోషియే షన్ ప్రతినిధి కట్టమంచి బాబీ పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే కేసులా?



గంగాధరనెల్లూరులో విలేకరులతో మాట్లాడుతున్న మాజీ డెప్యూటీ సీఎం నారాయణస్వామి

**గంగాధర నెల్లూరు:** కూటమి ప్రభుత్వ హామీ లపై ప్రశ్నిస్తే కేసులు పెట్టడం దారుణమని మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ధ్వజమెత్తారు. మంగళవారం గంగాధరనె ల్లూరు మండల కేంద్రంలో ఆయన విలేకరు లతో మాట్లాడారు. మహిళా నాయకురాలైన కృపాలక్ష్మి రాజకీయంగా ఎదుగుతున్న పరిస్థి తిని ఓర్వలేక, బురదజల్లే ప్రయత్నాలు చేస్తు న్నారని మండిపడ్డారు. కృపాలక్ష్మి రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టినప్పటి నుంచి నేటి వరకు ఎవర్నీ కించపరిచే విధంగా మాట్లాడలేదని, సోషల్ మీడియాలోని ఇన్‌స్టాగామ్‌లో అకౌంటే లేదని తెలిపారు. జన సేన నాయకులు ఉద్దేశపూర్వకంగానే కృపా లక్ష్మిపై తప్పుడు ఫిర్యాదు ఇచ్చి కేసు నమోదు చేయించారని మండిపడ్డారు. తన బిడ్డ పోస్టింగ్ చేశారని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుం టానని సవాల్ విసిరారు. సమావేశంలో మండల పార్టీ అధ్య క్షుడు వెంకటరెడ్డి, జిల్లా మాజీ సీడీసీఎంఎస్ చైర్మన్ వేల్కూర్ బాబురెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి. మాజీ రాష్ట్ర గ్రీనింగ్ కార్పొరే షన్ డైరెక్టర్ గుణశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు మునిరాజా రెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, సర్పంచ్ సుబ్రహ్మణ్యంయాదవ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఏకాంబరం, యువజన విభాగం అధ్యక్షులు కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.

### అక్రమ కేసులతో భయపెట్ట లేరు



వెదురుకుప్పం: మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

**వెదురుకుప్పం:** అక్రమ కేసులతో భయపె ట్టాలని చూస్తే ఇక్కడ ఉన్నది జగనన్న సైన్యమని బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు బట్టే సుబ్రమణ్యం స్పష్టం చేశారు. వెదురుకుప్పంలో ఆయన విలేకరు లతో మాట్లాడారు. మామిడి రైతులు ఎదు ర్కొంటున్న కష్టాలను చూసేందుకు వస్తున్న మాజీ ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు వెళ్లకూడదంటూ పోలీసులు నోటీసులు అం దజేయడం విడ్డూరంగా ఉందన్నారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బండి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్‌చార్జి కృపా లక్ష్మిపై అక్రమంగా కేసు పెట్టడం దారుణమన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ నాగరాణి, కార్యనిర్వాహక జిల్లా కార్యదర్శి రామయ్య, బూత్‌కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ, పంచాయతీ వింగ్ ప్రధాన కార్యదర్శి గోవిందయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చిరంజీవిరెడ్డి, గోవిందన్, కార్యదర్శి బొజ్జారెడ్డి, వాణిజ్య విహభాగం మండల అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నాగరా జు, విద్యా విభాగం అధ్యక్షుడు జగదీశ్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, నాయకులు పాల్గొన్నారు.

# రేపు మెగా పీటీఎం 2.0

- మండల స్థాయి అధికారులకు కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు
- ప్రతి పాఠశాలలో ఒక అధికారి పాల్గొనాలి
- ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో కార్యక్రమాలు
- ప్రత్యేకంగా తల్లి పేరుతో మొక్క నాటే కార్యక్రమం
- కలెక్టర్ సుమిత్‌కుమార్ వెల్లడి



కలెక్టర్ సుమిత్ కుమార్‌గాంధీ

**చిత్తూరు కలెక్టరేట్ :** జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠ శాలలు, కళాశాలల్లో ఈనెల 10వ తేదీన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ (పీటీఎం 2.0)ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ ఆదేశించారు. ఈ మేరకు ఆయన మంగళవారం క్షేత్ర స్థాయి అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని మం డల స్థాయిలోని ఎంఈవోలు, ఎంపీడీవోలు, తహ సీల్దార్, అర్బన్ ప్రాంతాల్లోని మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాల న్నారు. మెగా పీటీఎం కు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనేలా విద్యాశాఖ అధికారులు కసరత్తు చేయా లన్నారు. సచివాలయ ఉద్యోగులు కచ్చితంగా ఒక్కొక్క పాఠశాలలో కార్యక్రమానికి హాజరుకావా లన్నారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో కార్య క్రమ నిర్వహణ పై ఇదివరకే ఆయా ఆదేశాలివ్వడం జరిగిందన్నారు.

**ఉదయం 9కే కార్యక్రమం**

జిల్లాలోని ప్రభుత్వ 2,437, ప్రైవేట్ 506, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు 50 మొత్తం 2,993 విద్యాసంస్థల్లో తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించనున్నారని కలెక్టర్ తెలిపారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలల పరిధిలో ఉన్న 1,32,996 మంది, ప్రైవేట్ కళాశాలల పరిధిలోని 86,162, జూనియర్ కళాశాలల పరిధిలోని 7,576 మొత్తం 2,26,734 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు స్కూల్ గ్రాంట్స్‌లో రూ.2.68 కోట్లు విడుదల చేశా రన్నారు. ఈ నెల 10వ తేదీన ఉదయం 9 గం టలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఉదయం 11 గంటల వరకు తల్లిదండ్రులతో సమా వేశం, 11 నుంచి 11.20 గంటల వరకు ఆటల పోటీలు, 11.30 నుంచి పాఠశాల ప్రాంగణంలో ప్రజాప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు, అధి కారులు, దాతల ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేస్తారన్నారు. అనంతరం విద్యార్థుల తల్లి పేరుతో పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తారని కలెక్టర్ వివరించారు. ఈ కాన్ఫరెన్స్‌లో డీఈవో వరలక్ష్మి, సమగ్రశిక్ష శాఖ ఏపీసీ వెంకటరమణ పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ తవ్వకాలపై తనిఖీలు

సాక్షి ఎఫెక్ట్..

**సాక్షి టాస్క్‌ఫోర్స్:** తవణంపల్లి మండలం , మైనగుండ్లపల్లి ప్రాంతంలోని బాహుదా నదిలో ఇసుక తవ్వకాలపై మైనింగ్‌శాఖ అధికారులు నిఘా పెట్టారు. సాక్షి దినపత్రికలో జూన్ 25వ తేదీన ఇసు కాసురులకు కాసుల వర్షం అనే శీర్షికన వార్తా కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన మైనింగ్ శాఖ అధికారులు ఇసుక తవ్వకాలపై దృష్టిసారించారు. అలాగే పూతలపట్టు మండలంలోని వావి ల్‌తోటలో జరుగుతున్న ఇసుక తవ్వకాలపై కూడా తనిఖీలు చేప ట్టారు. అక్రమ తవ్వ కాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక సిబ్బందిని ఆదేశించారు.

# మామిడి గోడు వినరే!

- గిట్టుబాటు కాని మామిడి
- మాయమైన ప్రభుత్వ మద్దతు ధర
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతన్నలు
- ఆదుకోవాలంటూ విన్నపాలు
- పట్టించుకోని కూటమి నేతలు



ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతులు దిగాలు చెం దుతున్నారు. ఈ సారి ఆశించిన స్థాయిలో పంట చేతికొచ్చినా గిట్టుబాటు ధర లేక కుంగిపోతున్నారు. కనీసం కాయలు కొనుగోలు చేసేవారే లేకపోవడంతో రోడ్డుపాలు చేస్తున్నారు. ఫ్యాక్టరీల ఎదుట బారులు తీరి కనిపి స్తున్నారు. ర్యాంపుల్లో మామిడిని దింపుకునే నాథుడే లేకుండా పోయారు. ఇక చేసేది లేక ఏళ్లకా లంపాటు సాగుచేసుకుంటున్న మామిడి చెట్లను తెగనరికేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టిసారిస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధరపై రగి లిపోతున్నారు. మొదట కిలో రూ.12 అని చెప్పి మోసం చేశారని మండిపడుతున్నారు. ఇప్పుడు కిలో మామిడి ధర ఎంతో కూడా తెలియని పరిస్థితి నెలకొందని ఆరోపిస్తున్నారు. తమను ఆదుకునే వారే లేరని ఆవేదన చెందుతున్నారు. చేతికొచ్చిన పంట నోటికొందకుండా పోయిందని కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. – కాణిపాకం



మామిడి ఫ్యాక్టరీ ఎదుట బారులు తీరిన ట్రాక్టర్లు



అన్‌లోడ్ కోసం ఎదురు చూస్తున్న రైతులు

**ఈ ప్రభుత్వంతో ఒరిగిందేమీ లేదు**



2018లో ఇలానే అల్లాడిపోయాం. అప్పు డు కాయలు కొనే వారు లేక చెట్లల్లోనే వదిలేశాను. ఈ సారి కాయలు అడిగే వారు లేరు. బలవంతంగా ఫ్యాక్టరీలకు తోలుకుంటున్నాం. ఫ్యాక్టరీ రేటు తొతాపురి రూ.8 అని ప్రకటించాయి. ఎక్కడ ఆ రేటుకు కొనుగోలు చేస్తున్నారు..?. కానీ ఫ్యాక్టరీలను ఏం చేయలేక పోతోంది. సీఎం, మంత్రులు అలా వచ్చి...ఇలా వెళ్లిపోయారు. –సాము, చిత్తూరు మండలం

**ఒక్క పంటకూ దిక్కులేదు**



చక్కెర ఫ్యాక్టరీ మూయించిన ఘనత చంద్రబాబుదే. దీనికి ముందు పాల ఫ్యాక్టరీని మూయించారు. ఇదే మాది రిగానే మామిడి రైతులను ముంచేయాలని చూస్తున్నట్లు ఉంది. ఈ అవస్థలు ఎవరికి చెప్పుకోవాలి. చెరుకు పం డించి బెల్లం తయారీ చేస్తే ఆంక్షలు పెడుతున్నారు. వేరు శనగ పండిస్తే చేతికి అందే పరిస్థితి లేదు. ఇప్పుడు పంట మామిడి ఒక్కటే. –రాము, చిత్తూరు మండలం

**మా గోడు ఎవరికి చెప్పుకోవాలి?**



మాకు 8 ఎకరాల మామిడి తోట ఉం ది. ఎకరాకు 10 నుంచి 15 టన్నుల వరకు కాయలు వచ్చాయి. టేబుల్ రకాలు మాత్రం అమ్మిన కాడికి అమ్ము కున్నాం. దానికి కూడా ఈ సారి ధర లేదు. పులేరా రూ.4, బేనీషా రూ.5కు విక్రయించాం. తొతాపురి రూ.2కు అడు గుతున్నారు. ఈ పంట ఉన్న ఒకటే లేకపోయినా ఒకటే అనే నిర్ణయానికి వచ్చాము. పక్క రాష్ట్రాల్లో మామిడి పం ట పడింది. ఇక్కడ మాత్రం గాల్లో దీపంలా ఉంది. మా బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదు. –భక్తవత్సలంరెడ్డి, యాదమరి మండలం

**మద్దతు ఉత్తి మాటే**



మామిడి రైతులు ఏ విధంగా ఇబ్బం ది పడుతున్నారో నెలరోజులుగా చూస్తున్నాం. రోడ్డు మీద అల్లాడుతు న్నాం. ప్రభుత్వం మాత్రం మద్దతు ధరను జోరుగా ప్రకటించింది. ఆ ధర ఎక్కడ అమ లవుతుందో చెప్పాలి. ఏ ఒక్క ఫ్యాక్టరీలో కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన రూ.8 అమలు కావడం లేదు. రూ.5, రూ.4, మళ్లీ ఎంత ఇస్తారో కూడా తెలియదు. రైతులు ఏంపాపం చేశారని ఇలా మోసం చేస్తున్నారో తెలి యదు. పక్క రాష్ట్రంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి మామిడి రైతులకు మేలు చేశారు. ఇప్పటకైనా గొప్పలు మాని.. రైతులకు మేలు చేయండి. –రమేష్‌యాదవ్, యాదమరి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్, చిత్తూరు జిల్లా
2వ అంతస్తు, వివేకానంద భవన్,
న్యూ కలెక్టరేట్, చిత్తూరు

2025-27 సంవత్సరములకు సంబంధించి ప్రజా పంపిణీ పథకం క్రింద స్టేజ్–II ద్వారా ఆహార ధాన్యములు మరియు ఇతర నిత్యావసర వస్తువులు రవాణా చేయుట కొరకు

రీ - టెండరు నోటీసు

సం.పి.డి.ఎస్/3/స్టేజ్–II/చిత్తూరు 2025–27 తేది: 08.07.2025

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, చిత్తూరు వారి తరఫున జిల్లా లోని అన్ని మండల స్థాయి గోదాముల నుండి / నిల్వ గోదాముల నుండి వాటికి అనుసంధానింపబడిన మండలాలలోని చౌక ధర దుకాణములకు, స్కూల్స్, హాస్టల్స్ మరియు ఐ.సి.డి.ఎస్ కేంద్రాలకు ఎప్పటికప్పుడు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పేర్కొనబడు ఇతర ప్రదేశాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేయు బియ్యం మరియు ఇతర నిత్యావసర వస్తువులను 2025–27 (అగ్రిమెంట్ తేది నుండి 31.3.2027 వరకు) సంవత్సరములకు స్టేజ్–II క్రింద రవాణా చేయుటకు ఆన్‌లైన్ రీ-టెండరు కోరబడుచున్నవి. మండల స్థాయి గోదాములు ఈ కేంద్రములలో కలవు. 1) చిత్తూరు, 2) గంగాధర నెల్లూరు, 3) పూతలపట్టు, 4) బంగారుపాళ్యం, 5) పలమనేరు, 6) వి. కోట 7) శాంతిపురం, 8) కుప్పం, 9) పుంగనూరు, 10) సదుం, 11) రొంపిచెర్ల, 12) కార్వేటినగరం, 13) పచ్చికాపాలెం మరియు 14) నగరి.

స్టేజ్–II రవాణా కాంట్రాక్టుకు సంబంధించిన రీ-టెండరు ప్రక్రియ పూర్తిగా AP e-procurement పోర్టల్ నందు మాత్రమే జరుగును. (website address: https://tender.apeprocurement.gov.in).

ఆసక్తిగల రవాణాదారుడు సంస్థ https://tender.apeprocurement.gov.in website ను సందర్శించి బిడ్ డాక్యుమెంట్ మరియు రీ టెండరు ప్రకటన వివరాలను పొందవచ్చును. అదేవిధంగా టెండరును దాఖలు చేయుటకు పైన తెలిపిన website నందు రిజిస్టర్ చేసుకుని రూ.5900/- @ 18% GST తో కలుపుకొని టెండర్ షెడ్యూల్ కొరకు ఆన్ లైన్ ద్వారా చెల్లించి టెండరు డాక్యుమెంట్ ను డౌన్లోడ్ చేసుకోగలరు.

AP e-procurement పోర్టల్ నందు టెండరు డాక్యుమెంట్ పొందవలసిన మరియు అప్లోడు చేయవలసిన తేది మరియు సమయముల వివరములు

వివరములు తేది మరియు సమయము

1. బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడ్ ప్రారంభ తేదీ : 10.07.2025, ఉదయం 10.30 గంటల నుండి
2. ఆన్లైన్ బిడ్ల స్వీకరణకు చివరి తేదీ : 20.07.2025 సాయంత్రం 05.00 గంటలకు.
4. టెక్నికల్ బిడ్లు పరిశీలించు తేది : 21.07.2025 ఉదయం 11.00 గంటలకు
5. ఫైనాన్షియల్ బిడ్ పరిశీలించు తేది : 22.07.2025 ఉదయం 11.30 గంటలకు

జాయింట్ కలెక్టర్ మరియు పదవి రీత్యా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చిత్తూరు జిల్లా.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629

Wanted

Wanted Teachers for Reputed School, AnnaRao Circle for LKG (F), Hindi, P.S (M/F) for High School. 8886092144,9100933155.

Wanted Male or Female Maths Tuition Teacher. 1st to 10th Class (Sal: 4K to 5K) Timings: 6 P.M to 8.30 P.M. SS Tuition, Railway Colony, Tirupati, 79890 73897.

SBI నందు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయుటకు BRE లు కావలెను. (బ్యాంక్ లోపల కూర్చొని చేసే ఉద్యోగం) ఏదేని డిగ్రీ, 30 సం. లోపు, జీ: 18-24 వేలు. 9121278009, 9849848817.

We are hiring for the following positions at our KIA Show Room in Chittoor: Sales Executives, Service Advisors, Technicians & Assistant Service Manager, Cont: 9100773493, Mail Id:hr@hoshikia.com

Required Field Executives for Electronic Goods Procurement from stores. Ph.No: 9133399257, 9703333378

తిరుపతిలోని అన్నమయ్య సర్కిల్ నందు బట్టల షోరూంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Sal: 15,000/ + 4W/o+ ESI +EPF కలవు. 85812 51999, 98852 95999

Wanted Male Hostel Incharges and Class Room Incharges, Qualification Any Degree, Age Limit: 25 to 45 years, Salary: 13000/- to 20000/-. Working Location: Master Minds College, Tirupati. Contact: 92487 33375

ఎక్స్‌పీరియన్స్ కాదు.VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసు కొవ డానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవారు,RMP& డ్రైవర్స్ కావలెను. జీ: 15వేలు -40వేలు.ఫ్రీరూం+భోజనం. Hyd.9014885406

త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధు లను పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి ఫుడ్ జీ : 18K. Ph: 9640400073, 9160900024

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని లిఖితంగా పరిశీలించి పిదప ప్రత్యుత్తరించాల్సిందిగా మా పాఠకులకు కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే రీతిగా క్లైయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నాలుగులైన్ల ప్రకటనకు రూ. 375/- ప్రతి ప్రకటనపై
అదనపు లైనుకు రూ.:90/- G.S.T 5% అదనం
CONTACT : 9440166091, 9951602970